# మళ్ళీ కెరటంగ

**గుమ్మా నిత్యకళ్యాణమ్మ**

వివిధ ఒకపూట భోజనం చెయ్యడం మరచిపోతే మరచిపోవచ్చు గాక, ఆటలకని వెళ్ళిన పిల్లాడు దీపాలు పెట్టినా ఇంటికిరాకపోతే గాబరాపడటం మరచిపోతే మరచిపోవచ్చుగాక, మామగారికి ఏవేళకివ్వవలసిన మందులు ఆవేళకు, ఎప్పుడు ఇవ్వవలసిన ఇంజక్షను అప్పుడివ్వడం మాత్రం మరచిపోదు. ఏ మందు ఎన్ని గంటల ఎన్ని నిముషాల ఎన్ని సెకండ్లకిచ్చినది చార్టులో నోట్ చేస్తుంది. ఉదయమూ మధ్యాహ్నము రాత్రి టెంపరేచరు చూసి నోట్ చేస్తుంది. ఇలా వారం రోజుల నుంచి చేస్తున్నదా, నెలరోజులనుంచి చేస్తున్నదా, ఆరు నెలల నుంచి చేస్తుందా, ఏడాది నుంచి చేస్తుందా? ఉహూ... ఇంత కంటే ఎక్కువ కాలం నుంచే అంటే రమారమి తొమ్మిదేళ్ళ నుంచి. అప్పటికి వివిధ కొడుకు యశ్వంత్ ఏడాదివాడు.

వివిధ డాక్టర్ శ్రీకృష్ణ భార్య. భర్త దెబ్బలాడతాడని భయంతో కాదు, తన మామగారంటే తన భర్తకెంత అభిమానమో వివిధకు అంతే అభిమానం. శ్రీకృష్ణ తన తండ్రిపట్ల చూపుతున్న శ్రద్ధాభక్తులు చూసి వివిధ ముందు ముక్కుమీద వేలు వేసుకునేది ఆశ్చర్యంగా. ఎవరికైనా కన్నతండ్రిమీద ప్రేమ ఉంటుంది. అయితే అసాధ్యమైన రోగాలు వస్తే కొంతకాలానికైనా వారికి సేవలు చేయలేక విసిగిపోవడం, ఇతను తొందరగా చచ్చిపోతే బాగుండును అని అనిపించడం సహజం. అయితే శ్రీకృష్ణకు కలలో కూడా అలాంటి భావం కలగదని, తన తండ్రికి మరణమే రాకూడదని అతను తండ్రిని అహర్నిశలు కనిపెట్టుకుని ఉండడం ఆశ్చర్యం కలిగించక మానదు.

ఒకరోజు ఆమె మరచిపోయి సమయానికి మందులివ్వలేకపోయింది. రాత్రి చాలా పొద్దుపోయి ఇంటికి వచ్చిన శ్రీకృష్ణ చార్టు చూసి ఒక టాబ్లెట్ సకాలంలో తన తండ్రికి తన భార్య ఇవ్వలేదని గ్రహించి కారణం అడిగాడు. పొరపాటు జరిగిపోయిందని వివిధ అంగీకరించింది.

''వివిధా! ఇతనే నీ తండ్రి అయితే ఈ పొరపాటు చెయ్యావు అవునా?'' అని అడిగాడు. ఆ తరువాత ఏవేవో ఇంజక్షన్లు చేసి మందులిచ్చి రాత్రి చాలాసేపటి వరకు తండ్రిని గమనిస్తూ నాడి చూస్తూ కూర్చున్నాడు అతను.

ఆ తరువాత వివిధ మళ్ళీ అలాంటి పొరపాటు చెయ్యలేదు.

''ఎందుకురా! ఈ మందులు? నేను బ్రతికి ఏం సాధిస్తాను? నా బాధ్యతలు పూర్తి అయ్యాయి. దయచేసి నన్నూ మీ అమ్మ దగ్గరకు వెళ్ళిపోనియ్యి. ఇలా జీవించడమూ ఒక బ్రతుకేనా?'' అంటూ పాండురంగారావు కొడుకు ముందు కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు.

''నాన్నా!నువ్వు చచ్చిపోకూడదు. అది నేను భరించలేను. ప్లీజ్ నాతో సహకరించు'' అన్నాడు శ్రీకృష్ణ.

❖ ❖ ❖

డాక్టర్ శ్రీకృష్ణ ఉన్నత విద్యకోసం లండన్ వెళ్ళినప్పుడు అతని తల్లి వసంత మరణించింది. ఆ వార్త తెలిసినా అతను తల్లిని ఆఖరిచూపు చూడలేకపోయాడు.అతను తిరిగి వచ్చేసరికి ఆమె జ్ఞాపకాలే మిగిలాయి. అతను చాలా విలపించాడు. చదువుల నిమిత్తం తను విదేశానికి వెళ్ళకపోతే తల్లిని దక్కించుకుని ఉండేవాడినని అతను తలబాదుకొని ఏడ్చాడు.

మరణమనేది ఏ వ్యక్తికైనా తప్పదని శ్రీకృష్ణకు తెలియనది కాదు. అతను వైద్యం చేసినప్పటికీ కొందరు రోగులు చచ్చిపోయేవారు.తాను దగ్గరుండి వైద్యం చేసివుంటే తల్లి మరికొంత కాలం బ్రతికి ఉండేదే అని అతను భావించి బాధపడుతున్నాడు.

తల్లిదండ్రులమీద అతనికి అంత అవ్యాజప్రేమ ఉంది. వారి కారణంగానే తాను ఈ శిఖరాన్ని అధిరోహించగలిగాడు. సర్వ సాధారణంగా తల్లిదండ్రులు తమ పిల్లలు వృద్ధిలోకి రావాలనే కాంక్షిస్తారు. అయితే సాధ్యంకానప్పుడు పరుగులుపెట్టలేరు. ఒక సామాన్య కుటుంబంలో పుట్టాడు శ్రీకృష్ణ.

అతని తండ్రి ఒక సామాన్య మిల్లు కూలీ. దొరికే జీతం అంతంత మాత్రం. ఒక మోస్తరు సంపాదన ఉన్నవారే తమ బిడ్డలను మెడిసిన్ చదివించడానికి సాహసించలేరు. అలాంటిది ఆర్థికంగా ఏ దన్ను లేకున్నా వారు సాహసించడమే కాక తమ ధ్యేయాన్ని అందుకో గలిగారు.

"నీవు నీ తల్లి దగ్గరలేవు. నీవు వైద్యం చేయలేదు అది నిజమే అయినా, మీ అమ్మ వైద్యసహాయం అందక చనిపోలేదు. రోగికి ఏ డాక్టరైనా వైద్యం చేయగలడు కాని ప్రాణాన్ని పోయలేడు"

డా॥ శ్రీకృష్ణా! నీవు ఎందరికో వైద్యం చేస్తూ వస్తున్నావు. బ్రతికే ఆశలేని వారిని కూడా బ్రతికిస్తున్నావు అయితే నీ దగ్గర వైద్యం చేయించుకున్న అందరూ బ్రతుకుతున్నారా? కొందరు చనిపోతున్నారు. కొన్ని క్రిటికల్ కేసులొచ్చి నప్పుడు ఆ రోగి పరివారజనంతో నీవేమంటావు. 'నేను డాక్టర్ని నా చదువు నా అనుభవంతో రోగిని బాగుచేసే ప్రయత్నం నా శాయశక్తులా చేస్తాను. అయితే అతనికి ప్రాణం పోయడానికి నేను భగవంతుడిని కాను మీరు భగవంతుడిమీద నమ్మకం వుంచండి' అనే కదా! అంటే ఒక్కొక్క రోగి బ్రతకడని నీకు ముందే తెలుసు.

ఎవరు ఎంతకాలం బ్రతకాలో విధి వారి నుదుట రాస్తాడు. ఎంత సుప్రసిద్ధ వైద్యులైనా ప్రతీ పేషెంటును బ్రతికించలేరు. అది నీకు తెలియనిదా? మీ అమ్మగారికి కాలం చెల్లింది. నీ విచారానికి అర్థంలేదు" అంటూ నాటి డాక్టరు బోధ పరిచారు. శ్రీకృష్ణ క్రమక్రమంగా ఆ విఘాతం నుంచి తట్టుకున్నాడు.

శ్రీకృష్ణ ఆ నగరంలో పేరు మోసిన డాక్టరు. ధనవంతులు బీదవారు అని చూడకుండా అందరికి అందుబాటులో ఉంటాడు. పేదవారిని ఇంత ఇస్తేకాని ఆపరేషను చెయ్యను, వైద్యం చెయ్యను అని తిప్పి పంపడు. అవసర మైతే తన చేతి సొమ్ముతోనే ట్రీట్‌మెంట్ చేస్తాడు. అతని హస్తవాసి మంచిది కావటంవలన ఎక్కడెక్కడి నుంచో రోగులు అతనివద్దకు వస్తూ వుంటారు.

చిన్నతనంలో తండ్రికిచ్చిన మాట నిలబెట్టుకున్నాడు డాక్టరు శ్రీకృష్ణ.

వసంత పాండురంగారావు గార్ల ఏకైక సంతానం శ్రీకృష్ణ. అయితే అతనొక్కడే వారికి బిడ్డగా పుట్టలేదు. వారి తొలి సంతానం ఆడపిల్ల. పేరు నీరజ. ఆ తరువాత శ్రీకృష్ణ వెంకటరమణలు పుట్టారు. పాండురంగారావు ఒక మిల్లులో కూలీగా పనిచేసేవాడు. ఉదారమనస్కుడు. దైవభక్తి పాపభీతి కలవాడు.

## నిత్యసత్యాలు

లింగ-వచన-విభక్తి సూన్యాని
అవ్యయాని।
విద్య-వినయ-వివేక సూన్యసమూహాని మూర్ఖాని॥
ఉపమాన గుణక్రియాసంబంధము వలన
ఉపమేయమును
ఉపమానముగా ఊహించుట ఉత్ప్రేక్ష!
అభివాన గుణక్రియా సంబంధవు వలన
అవమానమును
అభిమానముగా భావించుట ఆపేక్ష!!
అన్యపదార్థ ప్రధానో బహువ్రీహి!
అన్యదేశ పదార్థ ప్రధానో దేశద్రోహి!!
ఉభయ పదార్థ ప్రధానోద్వంద్వః!
ఉభయనిర్ణయ ప్రధానోఉద్వాహః!!
అపాదానే పంచమి!
ఉపాదానే సంచి!!
స్వార్థం బైన యిత్తునకు సంధిలేదు!
స్వార్థంబైన అత్తకు బుద్ధిరాదు!!

మల్లాది నరసింహమూర్తి

చిన్నారి చేష్టలతో తల్లిదండ్రుల ఉల్లాలను ఆనందంతో నింపిన చిన్నారులు నీరజ వెంకటరమణలు చిరుప్రాయం లోనే చనిపోయారు. శ్రీకృష్ణ అయిదారాళ్ళ వాడు. నీరజ తొమ్మిదేళ్ళది. ఒకరోజు అర్ధరాత్రి భరించలేని కడుపునొప్పి వచ్చింది. పెద్ద పెద్ద డాక్టర్లకు చూపించారు. ఆపరేషను చేయడానికి కనీసం పాతికవేలు అవుతాయని ఆ డబ్బు ముందే జమచేస్తేనే కాని ఆపరేషను చేయలేము అని అన్నారు.

ఆ కార్పొరేట్ ఆస్పత్రులకు అప్పటికే వసంత బంగారాన్ని అమ్మి పరీక్షలకు ఫీజులకు పదివేలు ఖర్చుపెట్టి వున్నారు. ఆ డబ్బు ఎక్కడ నుంచి వస్తుంది? ఇచ్చేవారు ఎవరు. మరో గత్యంతరం లేక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళారు. డ్యూటీ డాక్టరు తన పని వదిలి ఏదో పార్టీకి వెళ్ళాడు. వస్తూనే వుంటారు అని నర్సు హామీ ఇస్తూనే రెండు గంటలు గడిపింది. పాండురంగారావు ఆ పార్టీ

ఎక్కడో కనుక్కొని వెళ్ళి డాక్టర్ని కలిసి తొందరగా రమ్మన్నాడు. పార్టీ మధ్యలో ఆ డాక్టరు రాగలడా?

పాండురంగారావులో ఏ శక్తి ఆవహించినదో డాక్టరు కాలరు పట్టుకున్నారు. నలుగురూ వచ్చి ఆ డాక్టర్ని విడిపించి ''రేపు నీ ఉద్యోగానికే ముప్పు వస్తుంది. వెళ్ళు'' అని నచ్చచెప్పారు. కాని డాక్టరు వచ్చినా ప్రయోజనం లేక పోయింది. అప్పటికే నీరజ మృతదేహంమీద తెల్ల దుప్పటి కప్పింది నర్సు. వసంత విలపిస్తోంది బిడ్డ శవం మీదపడి.

వైద్యులలో మానవత్వం లేదు. వారు చదువుకున్నది వైద్యం చేస్తున్నది ఎందుకు?

వసంతలో ఆనాడే ఓ కోరిక బలంగా నాటుకుంది.

నీరజ చనిపోయిన ఏడాదికే వెంకటరమణ చనిపోయాడు. డాక్టర్ల దగ్గరకు వెళ్ళవలసిన అవసరమే వారికి కలగలేదు. నిద్రలోనే ప్రాణాలు పోయాయి వాడివి.

## తెరవని పేజీలు

తెరచిన పుస్తకంలోనూ
తెరవని పేజీలుంటాయి
మరవని మనస్సులో అవి
మలినం చేస్తుంటాయి
పుస్తకంతోబాటు
మస్తకాన్నీ విప్పాలి
దాగిన రహస్యాలేమిటో
దాచకుండా చెప్పాలి
దాచిపెడితే దాగేవి కావు
తరతరాల దృశ్యాలు
అద్దంలా ప్రతిబింబిస్తుంటాయి
అనివార్య స్వభావంలో
అందుకే తెరవని పేజీలను
అవశ్యం తెరవాలి
పుస్తకాన్ని సమగ్రం చేసేందుకు!
మస్తకాన్ని సత్యదృష్టితో
చూసేందుకు!!

డా॥ అయాచితం
నటేశ్వరశర్మ

## ప్రస్థానం...

మనిషి ప్రగతి
వనం నుండి భవనానికి
మనస్సు గతి
శైశవం నుండి శవానికి!
ఈగలా కాదు
తేనెటీగలా వెతుకు
చెవిలా కాదు
కవిలా బ్రతుకు!
విత్తులను పాతిపెడితే
వేయితలలై విరుచుపడతయ్!
సత్సంకల్పానికున్న బలం
అలాంటిది మరి!
పుస్తకం రెక్కలు విప్పింది
రాజహంస రూపాన్ని దాల్చింది
నేను-
పరమహంసనయ్యాను!

డా॥ పింగళి
గంగాధర్ రావు

శ్రీకృష్ణ మిగిలాడు. తల్లిదండ్రులు వాడిని కంటికి రెప్పలా చూసుకుంటూ భగవంతుడా, ఈ చేత్తో ఇచ్చి ఆ చేత్తో తీసుకోవడం సమంజసమా? కనీసం వీడినైనా కరుణించు అని ప్రార్థించారు ఆ దంపతులు.

పాండురంగారావు తాత పల్లెటూరిలో ఓ కామందు వద్ద పాలేరుగా పనిచేసేవాడు. ఆ వెట్టిచాకిరి కొడుకు చేయరాదని నగరంలో ఓ మిల్లులో పనిలోపెట్టాడు. తండ్రితో పాటు పాండురంగారావు అదే మిల్లులో చేరాడు. పల్లె టూరిలో తగు మాత్రం మెట్టభూమి ఉంటే దాన్ని అమ్మి పాండురంగారావు తండ్రి నగరంలో ఓ చిన్న ఇల్లు కొన్నాడు.

''బాబూ! నువ్వు డాక్టరువి కావాలి'' అంది వసంత. అప్పుడు శ్రీకృష్ణ వయస్సు ఎనిమిది ఏళ్ళు కూడా లేదు. అక్క చావు కళ్ళారా చూశాడు శ్రీకృష్ణ. సరియైన తిండిలేకే తమ్ముడు చచ్చిపోయాడని వాడికి ఆరోజుల్లోనే

తెలిసింది.

''ఓ... నేను డాక్టర్ని అవుతాను'' సంతోషంగా అన్నాడు. తండ్రి ఇంటికి రాగానే ఆ మాట మరింత సంతోషంగా చెప్పి గెంతులేశాడు శ్రీకృష్ణ.

వసంత తరచూ ఆ మాట భర్తతో చెప్పేది.

''వసంతా! డాక్టరీ అంటే మాటలా? వాడిప్పుడు నాలుగవతరగతి. పదివరకు చదివించడమే మనకు కష్టం. ఆ పదిగట్టెక్కితే ఏ గుమస్తా ఉద్యోగమో వస్తుంది. వాడిలో ఎలాంటి ఆశలూ రేపకు. వాడిని మనం చదివించలేం'' అన్నాడు పాండురంగారావు భార్యతో.

కాని వసంత నిరాశ చెందలేదు. సరియైన వైద్య సదుపాయం లేకనే తన కూతురు తన కళ్ళముందు విలవిలలాడుతూ చచ్చిపోయింది. అలాంటి దుర్దశ అందరు తల్లులకు కలుగకూడదు.

మిల్లులో పనిచేస్తూ సంపాదిస్తున్న డబ్బు తిండికే సరిపోతుంది. పెద్దక్లాసులకు వెళ్తున్న కొద్దీ ఫీజులు పుస్తకాలకు డబ్బు పెరుగుతుంది. మరో మార్గం ఆలోచించాలి అనుకునేది. భర్త నడిగేది.

❖ ❖ ❖

చీకటివెంట వెలుగు, వెలుగు వెంట చీకటి వస్తూనే వున్నాయి. కాలపురుషుడు తొందరలో తన గమ్యం చేరుకునేందుకు పెద్ద పెద్ద అంగలో పరుగులు పెడుతున్నాడు అలసటను కూడా మరిచి.

భార్య ఏనాడూ తననేమీ కోరలేదు. ఆమె కోరిన కోరిక స్వార్థపూరితమైనది కాదు. భర్తగా ఆమె కోరిక తీర్చటం తన ధర్మం. కానీ పిల్లాడిని పెద్ద చదువులు చదివించే తాహతు తనకేది. దంచినమ్మకు బుక్కిందే కూలి అన్నట్లు. నెలంతా కష్టపడి పనిచేస్తే వచ్చే జీతమనగా ఎంత? మరో నాలుగేళ్ళుపోతే తనకు చిన్న ప్రమోషను ఇస్తారు.జీతం కాస్తా పెరగవచ్చు. అయినా మెడిసన్ తను చదివించలేడు.

''నిజమే ఈ ఉద్యోగంలో మనకది సాధ్యం కాదు'' అంది వసంత.

''ఆ సంగతి గ్రహించావు. సంతోషం. కాని నాకు ఇంతకన్నా పెద్ద ఉద్యోగం దొరకదే? నేను బి.ఏ.చదివినా ఎం.ఏ. చదివినా? వానాకాలపు బడి చదువు. పెద్ద అక్షరాలు కూడి చదవగలను సంతకం చేయగలను. మరి...?''

''కొన్నింటికి పెద్ద చదువు అవసరం కాదనను. అయితే మరి కొన్నింటికి చదువు అంతగా అవసరం లేదు'' అంది వసంత.

''నీ మనస్సులో ఉన్నది నేనర్థం చేసుకోలేను.ఆ చెప్పేది తిన్నగా చెప్పు. అయితే నీ మాట విని ఈ ఉద్యోగానికి తిలోదకాలు ఇవ్వలేను''

''మనం మన అదృష్టాన్ని పరీక్షించుకుంటే తప్పేమిటి?''

## కృతజ్ఞత

నా తలిదండ్రులకు
కృతజ్ఞతలు!
పేదోళ్ళను చూసినపుడు
నా కంటతడి పెట్టగలిగే
అందమైన మనసు
నాకు బహూకరించినందుకు!

## అం'తరం'

నాన్న
దుక్కికెళతానన్నాడు
వర్షం కావాలంటూ!
నేను
క్రికెట్ కెళతానన్నాను
వర్షం వద్దన్నాను!!

## తెలు'గోడు'

తెలుగుకు
ప్రాచీన హోదా
థేంక్స్!!

## రాజకీయం!

మాట మాటకీ తంత్రం
ఇదేమిటని అడిగితే
వాక్ స్వాతంత్రం!

గుడిమెట్ల గోపాలకృష్ణ

"తప్పులేదు. కాని ఏమిటా పరీక్ష? ఈ ఉద్యోగం వది లేయాలా?"

"ఏమండీ! నిదానంగా ఆలోచించండి వ్యాపారం చేస్తే దీనికి నాలుగింతలు గడించగలం"

"బాగుంది నీ సలహా! మొదటిదానికి మొగుడు లేడు వెనకటిదానికి కళ్యాణమందట. వ్యాపారానికి చదువు అక్కరలేదు. పోతే దానికి మదుపుకావాలి. మన దగ్గర సొమ్ము పాతర్లు ఉన్నాయా?"

"మీరు విననంటే ఎందుకు చెప్పాలి. మిమ్మల్ని వెండి బంగారాల కొట్టు పెట్టమనడంలేదు. ఏదైనా చిన్న వ్యాపారం మొదలెట్టమంటున్నాను. దానికి వేలు పెట్టుబడి అక్కర లేదు" అంది.

"నీ బుర్రలో ఏముందో నాకు తెలియదు.ఎంత చిన్న వ్యాపారానికైనా పెట్టుబడి కావాలి. పైగా దానికంటూ ఓ చిన్న దుకాణమైనా ఉండాలి" అన్నాడు పాండురంగారావు.

"మీరన్నది కాదనను. రంగమ్మ తట్టలో కూరలు తెచ్చి ఇంటింటికి తిరిగి అమ్ముకొంటుంది. ఆ సంపాదనతో దాని ఇల్లు గడుస్తున్నది"

"అంటే నన్నూ తట్టపట్టుకొని వీధి వీధి తిరిగి అమ్మమంటావు. నిజమే దానితో ఇల్లు గడుస్తుంది. అయితే నేను చేస్తున్న పనితోనూ ఆ మాత్రం తిండి తింటున్నాముగా?"

"తట్టపట్టుకొని నేను అమ్ముతాను. మీరు ఓ తోపుడు బండి అద్దెకు తీసుకోండి. దగ్గరలో ఉన్న సంత నుంచి సరుకు తెండి. దానికి ఒక వెయ్యో, రెండువేలో మదుపు సరిపోతుంది"

"అంత డబ్బూ లేదుగా?"

"నా గొలుసు తాకట్టు పెట్టండి. ఆరు నెలల్లో విడిపించుకుందాం"

పాండురంగారావుకి ఆ సలహా నచ్చింది. ఓ మంచి రోజున ఆ పని ప్రారంభించాడు. నమ్మకంగాను అతి తక్కువ లాభానికి మంచి కూరలు అమ్మడంవలన అతను దానిలో బాగానే నిలబడిపోయాడు క్రమేపి అతని కూరల వ్యాపారం మూడు పువ్వులు,ఆరు కాయలుగా అయింది.

❖ ❖ ❖

"బాబూ! నువ్వు అయిదేళ్ళ వయసులో ఉండగా మీ అక్క సరియైన వైద్య సదుపాయం లేక మరణించింది. ఆ తరువాత మరో ఏడాదికి నీ తమ్ముడు చచ్చిపోయాడు. అప్పటి నుంచి మా ఆశలు నీమీదే పెట్టుకున్నాం. మన కంత అన్యాయం చేసిన దేముడు కొంత మేలు చేశాడు. నీవు డాక్టరువి కావాలి... పేదవారికి వైద్య సదుపాయం అందాలి. నీవు మెడిసిన్ చదవాలి" అంది వసంత శ్రీకృష్ణతో.

"అమ్మా!ఆరోజులు నాకు లీలగా గుర్తున్నాయి. మీరు నాకోసం ఎంత కష్టపడుతున్నారో నాకు తెలుసు. మీ కోరిక నెరవేరుస్తాను" అన్నాడు.

నాలుగో సంవత్సరంలో ఉండగా ఫీజులకు డబ్బు లేకపోయింది. బీదవాడికి యాభైవేలు అప్పు ఎవరిస్తారు? పాండురంగారావుకి దిక్కుతోచలేదు. ఇన్ని సంవత్సరాల చదువు వృధా కావలసినదేనా? వసంతా అంతే బాధ పడింది.

శ్రీకృష్ణ చాలా చింతిచాడు. ఇంతకాలం చదివినది వృధాయేనా? ఈ చదువువలన తనకు ఒరిగేది ఏమిటి?

పాండురంగారావుకి అతని మిత్రుడు శ్రీశైలం సలహా ఇచ్చాడు. నీకు స్వంత ఇల్లు ఉన్నది కదా? దాన్ని అమ్మేస్తే

## ఒక్కటిచాలు

**పం**చమస్వరమెత్తిపాడే
ఒక్క పికం చాలు
మోడువారిన తరువులలో
విరులు సిరులు వికసించేందుకు!
సొగసు చెలువూరించే
ఒక్క కలువ చాలు
అనుభూతి పెదవులపై
కెంపులొలికేందుకు!
నీలి నింగిపై నిక్కిచూచే
ఒక్క నక్షత్రం చాలు
శూన్యం హృదయంలో
చైతన్యం చిలికేందుకు!
విరులు చుట్టూ పరిభ్రమించే
ఒక్క మధుపం చాలు
మనిషిలో దాగిన స్వార్థానికి
సవాలుగా నిలిచేందుకు!!

సి.కామేశ్వరరావు

నీ సమస్యకు పరిష్కారం వుంటుంది. నీ కొడుకు చదువు పూర్తి అవుతుంది అంటూ.

ఎలాగైతేనేం శ్రీకృష్ణ డాక్టరు డిగ్రీ సంపాదించాడు.

మూడు సంవత్సరాలలో అతను ఆ నగరంలో పేరు మోసిన డాక్టర్లలో ఒకడయ్యాడు. వివిధతో అతని వివాహం జరిగింది. వారికి ఒక కొడుకు పుట్టాడు యశ్వంత్ అని పేరు పెట్టారు. తాతా నాయనమ్మలు వాడిని అల్లారు ముద్దుగా పెంచుతున్నారు. తండ్రిని మరి వ్యాపారం చేయనివ్వలేదు.

''నాన్నా!నా చదువు నిమిత్తం నీవు ఉన్న ఇంటిని అమ్మివేశావు. ఆ దుఃఖం లేదా?'' అని అడిగాడు శ్రీకృష్ణ.

''దుఃఖమా?! నా స్నేహితుడు ఆ దారి చూపించక పోతే నీ చదువు అసంపూర్తిగా నిలిచిపోయేది. నేనూ మీ అమ్మా దుఃఖించేవాళ్ళం ఇప్పుడు నీవు ప్రయోజకుడ వయ్యావు.మీ అమ్మ మాట నిలబెట్టావు. దుఃఖం దేనికి?'' అన్నాడు పాండురంగారావు.

''నాన్నా! మీకోసం ఇల్లు కొన్నా.చూడటానికి రారా?'' అన్నాడు అదేరోజు వారా ఇంటిని చూశారు. కొన్నాళ్ళ తరువాత గృహప్రవేశం చేశారు.

❖ ❖ ❖

పాండురంగారావు ఆరోగ్యం బాగా దెబ్బతింది. భార్య చనిపోయిన తరువాత అతనికంతా శూన్యంగా ఉంది. తండ్రికి పరీక్షలు చేశాడు. తనకు నమ్మకం కుదరక ఇద్దరు ముగ్గురు స్పెషలిస్టులకు చూపించాడు.

''మీ నాన్నగారికి ప్రాణాపాయం లేదు. అయితే అతను తిండి విషయంలో చాలా కట్టుబాట్లు పాటించాలి. ఉప్పు, తీపి, నూనెలు కారం అసలు భోజనంలో ఉండ కూడదు. ఉడికించిన కొన్నిరకాల కూరలనే తినాలి. కాకర కాయ రసం వీలైనంత త్రాగుతూ వుండాలి.మూడు పొడి రొట్టెలు పూటకు తినాలి. అలా రోజులో నాలుగుమార్లు తిన్నా ఇబ్బందిలేదు. రోజూ ఇన్సులిన్ తీసుకోవాలి. మందులు సక్రమంగా వాడాలి. అలసట పనికిరాదు. బరువు పనులు చేయకూడదు. ఉదయం అరగంట పాటు నడవాలి. అది సాధ్యంకాకపోతే ఆర్టిఫిషియల్ సైకిలింగ్ ఒకగంట చేయాలి. ఇలా ఎన్నిరోజులు చేస్తే అంత కాలం ప్రాణాపాయం లేదు.

డాక్టర్లు చెప్పింది తండ్రికి చెప్పాడు శ్రీకృష్ణ.

''అలా ఎలా జీవించేది. జిహ్వను చంపుకోలేనురా! నాకు అన్నీ తినాలని ఉంటుంది''

''నాన్నా! నీ ఆరోగ్యం నాకు ముఖ్యం. నన్ను ఇంత వాడిని చేసిన నిన్ను నేను చంపుకోలేను''

## 'ప్రజాస్వామ్యం'... ఓ పాలకుండ

మన ప్రజాస్వామ్యం

ఓ 'పాల'కుండ

రాజ్యాంగమనే 'గట్టి' -

'ఉట్టి'పై వుంటుందిది తొణకకుండ

ప్రజలే చూడాలి దీన్ని 'నేల' పాలవ్వకుండ

ఏ (?) ఒక్కరో-ఇద్దరో... కొందరో కాజేయకుండ

దీనిపై కప్పి కాపాడాలి మన జాతీయజెండా

దీనిలోని 'వెన్న'... 'మీగడ'లు... ఆరగించాలి

మనం - మన పిల్లాపాపలు ఆనందంగా కడుపునిండా

మన ప్రజాస్వామ్యంలో 'అన్నీ' అందరికీ సమ'పాలు'

కానరావు ఇందులో అసమాన'తల' 'లోపాలు'

అందరూ కలసి సరిదిద్దనూ వచ్చు సదరు 'లోపాలు'

అందుకే... మన ప్రజాస్వామ్యం... ఓ 'పాలకుండ'

దీన్ని సదా రక్షిస్తూనే వుండాలి...

అందరూ రెప్పలార్పకుండా

మనం ఏమాత్రం ఏమరుపాటుగా వున్నా...

ఊరుకుంటాయా... ఊర కుక్కలు...

'ఊరికే' దీన్ని జుర్రేయకుండా...?

జాగ్రత్తసుమా!

మన ప్రజాస్వామ్యం

ఓ 'పాలకుండ'

బి.ఎం.పి.సింగ్

ఆనాటి నుంచి పాండురంగారావు బ్రతుకు దుర్భరమైంది. యశ్వంత్‌కి స్వీట్లు ఇష్టం. తన తండ్రి తనూ తింటానని పట్టుబట్టడంతో స్వీట్లు ఇంటిలోనికి రాకుండా చేశాడు.

స్నేహితులతో తన బాధ వెళ్ళగక్కుకొని ఇలా జీవచ్ఛవంలా నోరు కట్టుకు బ్రతికేకన్నా నాకిష్టమైనవి తింటూ చనిపోవడమే ఉత్తమం. నేను ఇంకా బ్రతికి ఏమి సాధిం

చాలి? అని ఏడ్చేవాడు పాండురంగారావు.

''నాన్నా! నిన్ను నేను చనిపోనివ్వను. నీవు ఇలాగైనా నాకళ్ళముందు వుండాలి'' అంటాడు శ్రీకృష్ణ.

మరో మూడేళ్ళు గడిచాయి.

ఆ ఇంట్లో ఏనాడు పార్టీలు జరగలేదు. తండ్రి కారణంగా భార్య పుట్టినరోజులు, పిల్లాడి పుట్టినరోజులు కూడా జరపలేదు.

''ఏమండీ! పిల్లాడికి పదేళ్ళు వస్తున్నాయి.కనీసం ఈ పుట్టినరోజు జరుపుకుందాం'' అని వివిధ భర్తను బ్రతిమాలింది. భార్యను పిల్లాడిని అసంతృప్తి పరచలేక పోయాడు.

''నాన్నా! యశ్వంత్ పదవ పుట్టినరోజు వేడుక జరపాలంటున్నది వివిధ. వాడూ తన పుట్టినరోజు జరపటం లేదని బాధపడుతున్నాడు'' అన్నాడు శ్రీకృష్ణ.

''అవునురా! నేను జబ్బు మనిషినని ఇంట్లో వాళ్ళ ముచ్చట్లు ఎందుకు తీర్చవు?''

''అది కాదు నాన్నా! నీకు స్వీట్లు, ఆ గరమ్ మసాలా కూరలు, పూరీలు ఇష్టం. నీవు తినకూడదు. మరి నీకు పెట్టకుండా మేం ఇంట్లో ఎలా తింటాం?''

''బాగుందిరా నీమాట. నేను తినకూడదని మీరెందుకు మానేయాలి. మీరు జబ్బు మనుషులు కారే''

''కాని నువ్వు ఆ పక్కలకు రాకూడదు. వస్తే నీకు తినాలనిపిస్తుంది''

''సరే, నేను గది కదలి రాను''

పార్టీ బ్రహ్మాండంగా జరుగుతోంది. చాలామంది వచ్చారు. యశ్వంత్‌కు చలా బహుమతులు వచ్చాయి. వాటిని తెచ్చి తాతకు చూపించాడు.

ఇద్దరు నౌకర్లను తండ్రి గదిలో కాపలా ఉంచాడు శ్రీకృష్ణ.

''మా నాన్నగారు మీ ఇద్దర్ని అర్జంటుగా రమ్మంటున్నారు. అక్కడేవో పనులు ఉన్నాయట'' అన్నాడు యశ్వంత్ ఆ నౌకర్లతో.

వాళ్ళు ముందు సందేహించినా పదేళ్ళ పిల్లాడు అబద్ధం ఎందుకు చెప్తాడు అని వెళ్తూ ''బాబూ! మేం వచ్చే వరకు తాతగారికి సహాయంగా ఉండు'' అన్నారు.

''నేనందుకేగా వచ్చాను'' అన్నాడు.

''బాబూ! పార్టీ బాగా జరుగుతున్నదా?'' పాండురంగారావు యశ్వంత్‌ను అడిగాడు.

''ఓ బాగా జరుగుతున్నది తాతా.స్వీట్సు తింటావా?'' అడిగాడు ఆప్యాయంగా తాత దగ్గరకు వచ్చి.

''తినాలనే ఉంది తాతా! కానీ మీ నాన్న నేనేవీ తినకూడదని కట్టడి చేశాడు. కమ్మటి ఆ రుచులు గాలిలో వచ్చినా ముక్కు పుటాలను తాకుతున్నాయి. ఏమిటో జీవచ్ఛవంలా బ్రతుకుతున్నాను చావైనా తొందరగా రాదు'' పాండురంగారావు కన్నీళ్ళు పెట్టుకున్నాడు.

''ఈ డాక్టర్లు ఇంతే తాతా! ఉండు నీకోసం స్వీట్లు తెచ్చాను'' అంటూ గదిలోంచి బయటకొచ్చి రెండు ప్లేట్లు తెచ్చి తాతకు ఇస్తూ ''తాతా! తొందరగా తిను, ఆ నౌకర్లు రాకముందు'' అన్నాడు. ఆ స్వీట్స్ చూడగానే పాండురంగారావుకి నోరూరింది.

''బాబూ, యశ్వంత్! నేనంటే నీకెంత ప్రేమ'' అన్నాడు. అతను రెండు జిలేబీలూ, ఒక రసగుల్లా తిని ''మరి తినలేను బాబూ! ఇన్నాళ్ళకు నా కోరిక నెరవేరింది. ఇక నేను నిశ్చింతగా చచ్చిపోతాను. అయినా నీవు నాకివి ఇచ్చావని మీనాన్నకు తెలిస్తే...?'' ఆ తరువాత అతను మరి మాటలాడలేకపోయాడు కుర్చీలో వెనక్కు వాలిపోయాడు.

ఏం జరగబోతుందో యశ్వంత్‌కు తెలుసు. తనకు తెలుసు ఆ మిఠాయిలు అతనిమీద విషంలా పనిచేస్తాయని. కాని తాత తపనను తను చూడలేడు. ఇలా బ్రతికేకంటే చావే మంచిది కదా? ఇలా మనిషిని చంపేయడం మెర్సీ కిల్లింగ్ అంటారని వెంకటేష్ తాతగారు పలుమార్లు అన్నారు. తన తాత కూడా తననెందుకు బ్రతికిస్తున్నావురా అని తన తండ్రితో రోజూ అంటూనే ఉన్నాడు.

నౌకర్లు వచ్చేలోగా ఆ ప్లేటు దాచివచ్చాడు యశ్వంత్.

నౌకర్లు రాగానే పాండురంగారావు మరణావస్థలో ఉన్నారని గ్రహించి ఆ సంగతి తమ యజమానికి చెప్పారు. డాక్టరు శ్రీకృష్ణ అతని భార్య వివిధ ఇంకా ఎందరో గదిలోనికి వచ్చారు. తండ్రిని పరీక్ష చేశాడు. అయితే అప్పటికే చెయ్యి జారిపోయింది. పాండురంగారావు ప్రాణం అనంత వాయువుల్లో కలిసిపోయింది.

''నాన్నా! తాత చావుకి నేను కారణం. మీరు నన్నెలా శిక్షించినా సరే'' అన్నాడు ధైర్యంగా.

''నాన్నా! తాతగారికి బ్రతకాలన్న కోరికలేదు. అతడ్ని ఎందుకు ఇలా జీవచ్ఛవంలా ఉంచారు'' అని ప్రశ్నించాడు.

వెంకటేష్ యశ్వంత్‌ను మనసులోనే అభినందించాడు.

డాక్టరు శ్రీకృష్ణ మొదట బాధపడినా, తన కొడుకు చేసిన పని మంచిదే అని అనుకున్నాడు. ■